క్లుప్తంగా

ఎస్ఈ వేణుమాధవ్‌ను కలిసిన డీఈ



జనగామ రూరల్: పదోన్నతిపై వచ్చి విధుల్లో చేరిన డీఈ గణేష్ సోమవారం ఎస్ఈ వేణు మాధవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో వరంగల్ డిస్ట్రిబ్యూషన్ విభాగంలో ఏడీఈగా పని చేసిన గణేష్ పదోన్నతిపై జన గామ గ్రిడ్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఈని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

పారిశుద్ధ్య పనులు



సాక్షి ఎఫెక్ట్..

బచ్చన్నపేట: మండలంలోని మన్‌సాన్‌పల్లి గ్రామంలో 'మురుగు నీటితో కంపు' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన జీపీ సిబ్బంది మురుగు నీటిని, చెట్లను సోమవారం తొలగించారు. ముగురు నీటి గుంతలో మట్టిని పోసి ఆయిల్ బాల్స్‌ను వేసి ఈగలు, దోమల బెడద లేకుండా చేశారు.

సీఐని కలిసిన పద్మశాలీలు



రఘునాథపల్లి: ఇటీవల బాధ్యతలు చేపట్టిన జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డిని రఘునాథపల్లి సర్కిల్ కార్యాలయంలో పద్మశాలీ సంఘం నేతలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీఐకి మొక్క అందజేసి శాలువాతో అభినందించారు. సీఐతో పాటు ఎస్సై డి.నరేష్‌ను శాలువాతో సత్కరించారు. జిల్లా పద్మశాలీ సంఘం ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి, రాష్ట్ర నేత రాపోలు రామ్మూర్తి, జిల్లా సీనియర్ నేతలు వల్లాల అశోక్, రాపోలు పృథ్వీ తదితరులు ఉన్నారు.

సన్మానం

రఘునాథపల్లి: రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఏఎస్సై ఉబేదుల్లాను ఎస్సై దూదిమెట్ల నరేశ్, పోలీసులు సత్కరించారు. సోమవారం పోలీస్‌స్టేషన్‌లో శాలువాలతో సన్మానించి ఏఎస్సై సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిబద్ధతతో విధులు నిర్వహించిన ఉద్యోగికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఉద్యోగాన్ని బాధ్యతగా చేసిన వారు ప్రజల మన్ననలు పొందుతారని, విధులు ఎక్కడ నిర్వహించినా మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు సామల శ్రీనివాస్, పోతుల శ్రీనివాస్, కానిస్టేబుల్స్ వీరన్న, యాకయ్య, భాస్కర్, నర్సయ్య పాల్గొన్నారు.

దోమల మందు పిచికారీ



తరిగొప్పుల: మండలకేంద్రంలోని కమ్మరిపేట పరిధిలో డెంగీ కేసులు నమోదు కావడంతో నర్మెట మెడికల్ ఆఫీసర్ స్టెల్లా రవళి ఆధ్వర్యంలో సోమవారం స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా డెంగీ భారిన పడిన వారి ఇళ్లతో పాటు పరిసరాలలో దోమల నివారణ మందును పిచికారీ చేశారు. సీహెచ్ఓలు రవీందర్, రహమాన్, హెల్త్ అసిస్టెంట్ ప్రభాకర్, ముస్తఫా ,ఏఎన్ఎం వసంతరాణి, ఆశ వర్కర్లు ప్రేమలత, శారద ఉన్నారు.

గోదావరి జలాలతో చెరువులను నింపాలి

జనగామ రూరల్: గోదావరి జలాలతో జిల్లాలోని చెరువులను నింపాలని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి యాసారపు కర్నాకర్ కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో ఏఓ రవీందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు కురవక పోవడంతో రైతాంగం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి గోదావరి నీరు విడుదల చేయాలని కోరారు.

ఆర్థికసాయం



బచ్చన్నపేట: గంగాపూర్ గ్రామానికి చెందిన కర్ణాల రజిత కూతురు రేఖ వివాహానికి ఎంఎస్ఆర్ యూత్ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు ఎడ్ల మధుసూదన్‌రెడ్డి రూ. 10 వేల సాయం అందజేశారు. ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించారు. నర్సింహులు, సదానందం, తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తి: సోదరులకు రాఖీ కడుతున్న అక్కలు



స్టేషన్‌ఘన్‌పూర్‌లో..



మాజీ ఎమ్మెల్యే రాజయ్యకు రాఖీలు కడుతున్న సోదరీమణులు

అనుబంధానికి ప్రతీక 'రాఖీ'

అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీపండుగను సోమవారం జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. వివిధ ప్రాంతాల్లో ఉండే మహిళలు, యువతులు తమ అన్నలకు, తమ్ముళ్లకు రాఖీ కట్టేందుకు పుట్టింటికి రాగా సందడి నెలకొంది. యువతులు, మహిళలు తమ సోదరులకు ఎంతో ఆప్యాయతతో రాఖీలు కట్టారు. అందుకు సోదరులు ఎంతో సంతోషిస్తూ తమకు ఉన్నంతలో సోదరీమణులకు చీరెలు, కట్నాలు అందించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

\- సాక్షి నెట్‌వర్క్



నర్మెట: అన్నా, తమ్ముళ్లకు రాఖీలు కడుతున్న అక్కా చెల్లెలు



కొడకండ్ల: తమ్ముడిని ఆశీర్వదిస్తున్న సోదరి



బచ్చన్నపేట: సోదరులకు రాఖీలు కడుతున్న అక్కా, చెల్లెలు



పాలకుర్తి: ఈరవెన్నులో..



చిల్పూరు: పాఠశాలలో..



బచ్చన్నపేటలో..



రఘునాథపల్లిలో..



పాలకుర్తిటౌన్‌లో..



లింగాలఘణపురంలో..



నర్మెట: తహసీల్దార్‌కు రాఖీ కడుతున్న ఆర్ఎస్ఎస్ నాయకులు

50 ఏళ్ల తర్వాత..



స్టేషన్‌ఘన్‌పూర్: రాఖీపండుగ సందర్భంగా మండలంలోని విశ్వనాథపురం గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ దాసు నర్సయ్యకు 50 ఏళ్ల అనంతరం అతడి అక్క రాజమ్మ సోమవారం రాఖీ కట్టింది. వివిధ కారణాలతో 50 ఏళ్లుగా రాజమ్మ సోదరుడు నర్సయ్యకు రాఖీ కట్టలేకపోయింది. వారి మధ్య అంతరాలు తీరగా జనగామలో ఉండే రాజమ్మ విశ్వనాథపురంలోని తమ్ముడి ఇంటికి వచ్చి సాంప్రదాయబద్ధంగా రాఖీ కట్టి మురిసిపోయింది. 50 ఏళ్ల తర్వాత తమ్ముడికి రాఖీ కట్టడం ఎంతో సంతోషంగా ఉందని వృద్ధురాలు తెలిపింది.

నియామకం



జనగామరూరల్: మండలంలోని పసరమడ్ల గ్రామానికి చెందిన మిద్దెపాక సిద్దులును కాంగ్రెస్ ఎస్సీ విభాగం రాష్ట్ర జాయింట్ కన్వీనర్‌గా నియమిస్తూ పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షుడు నగరిగారి ప్రీతం సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హైదరాబాద్‌లో సిద్దులుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మిద్దెపాక సిద్దులు విలేకరులతో మాట్లాడుతూ తన సేవలను గుర్తించి పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర జాయింట్ కన్వీనర్‌గా నియమించినందుకు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రతాప్‌రెడ్డి, విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పీత్రం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

ఘనంగా యజ్ఞోపవీత ధారణ



జంధ్యాలు వేసుకుంటున్న పద్మశాలీలు

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో పద్మశాలీలు సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా ఘనంగా యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పద్మశాలీలు ఆలయానికి చేరుకొని జంధ్యాలను వేసుకున్నారు. మార్కండేయ స్వామికి ఘనంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వేముల సత్యనారాయణ, మంగళంపెల్లి కృష్ణమూర్తి, ఘనపురం నాగేష్, మచ్చ నరేందర్, పెండెం నాగేష్, వేముల మురళి, గుండా కేశవులు, గుర్రపు బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలోని జంధ్యాల పౌర్ణమిని పద్మశాలీలు పంచగుళ్లలో నిర్వహించారు. గ్రామానికి చెందిన కుల పెద్దమనిషి పెనుగొండ రమేశ్ ఇంటి నుంచి పట్టు వస్త్రాలను ఆలయం వరకు డప్పు వాయిద్యాలతో తీసుకెళ్లారు. మార్కండే ఆలయ అర్చకుడు రఘు శర్మ నేతృత్వంలో స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, చిలుకమారి వెంకటేశ్వర్లు, చిదిరాల ఎల్లయ్య, మార్కండేయ, కూరపాటి సుదర్శన్, సోమేశ్వర్, సుధాకర్, వెంకన్న పాల్గొన్నారు.

భుజేందర్‌కు పురస్కారం



పురస్కారం అందుకుంటున్న భుజేందర్

పాలకుర్తి టౌన్: తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని బమ్మెర గ్రామానికి చెందని పోతన సాహిత్య కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు మాన్యపు భుజేందర్ పురస్కారం అందుకున్నారు. ఈ నెల 18న ఆంధ్రప్రదేశ్‌లోని బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం అంబేడ్కర్ కమ్యూనిటీ భవనంలో శ్రీశ్రీ కళావేదిక ముందస్తు నిర్వహించిన 138వ శతాధిక కవి సమ్మేళన తెలుగు భాషా దినోత్సవ సంబరాల్లో ఆయన చేసిన కవితా గానానికి పురస్కారంతో సన్మానించారు. ఈ సదర్భంబగా కవులు, సాహితివేత్తలు పురస్కార గ్రహీత భుజేందర్‌ను అభినందించారు.

పేరిణి నృత్యం శిక్షణ ప్రారంభం



శిక్షణ ప్రారంభోత్సవంలో లయన్స్‌క్లబ్ బాధ్యులు

స్టేషన్‌ఘన్‌పూర్: జనగామకు చెందిన శ్రీచంద్ర కళా నిలయం వారి ఆధ్వర్యంలో ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో స్థానిక లయన్స్‌క్లబ్ సహకారంతో నిర్వహిస్తున్న పేరిణి నృత్యం శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఘన్‌పూర్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు అంబటి కిషన్‌రాజు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర నృత్యమైన పేరిణి శిక్షణను శ్రీచంద్రకళానిలయం గురువు సంతోష్ ఆధ్వర్యంలో స్థానిక లయన్స్‌క్లబ్ భవనంలో నిర్వహిస్తున్నారన్నారు. ప్రస్తుతం 40 మంది విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నారని, వారంలో రెండు రోజులు ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న వారు పూర్తి వివరాల కోసం 98661 77109 నంబర్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో క్లబ్ బాధ్యులు విజయ్‌చందర్, వెంకటేశ్వర్లు, ఆమంచ మధుసూదన్, కొకోటి రాంకిషన్, వేణుగోపాలచారి, వీటీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లూయిస్ డాగురేకు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న ఫొటో గ్రాఫర్లు

బచ్చన్నపేట: ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవాన్ని మండల కేంద్రంలో సోమవారం ఫొటోగ్రాఫర్లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ అతిథి గృహంలో కెమెరా సృష్టికర్త లూయిస్ జాక్వాస్ మాండే డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ మండల అధ్యక్షుడు సూత్రమే రమేష్, ఉపాధ్యక్షుడు రాపెల్లి సదానందం, సభ్యులు, శాంతయ్య, నీల కుమార్, మచ్చ సతీష్, మహేష్, దశరథ, గణేష్, సిద్ధూ నర్సింహులు, ప్రసాద్, శివ, నర్సింహులు, రాజు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వినతుల స్వీకరణ



వినతులు స్వీకరిస్తున్న తహసీల్దార్ యుగేందర్

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో తహసీల్దార్ పురం యుగేందర్ దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణిలో రెవెన్యూ సమస్యలపై ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ తెలిపారు. ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తామని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

విజయవంతం చేయాలి

జఫర్‌గఢ్/దేవరుప్పుల: రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట నేడు (మంగళవారం) చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్ల సుందర్‌రామిరెడ్డి పిలుపునిచ్చారు. జఫర్‌గఢ్, దేవరుప్పులమండల కేంద్రాల్లో వారు సోమవారం వేర్వేరుగా మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రూ.2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీ మేరకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకపోవడంతో రైతులు తీవ్ర అందోళనకు గురవుతున్నారన్నారు.

పోచమ్మ బోనాలు



చిల్పూరు: మండలంలోని పల్లగుట్ట గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిల్పూరు ఆలయ శాశ్వత అభివృద్ధి దాత శ్రీధర్‌రావు ఇంటి నుంచి డప్పు చప్పుళ్ల మధ్య విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు కేశోజు నిరంజనాచారి, ముక్కెర అశోక్, కేశోజు శాయిచందర్‌చారిలు బోనంతో పోచమ్మ ఆలయానికి వెళ్లి మొక్కులు చెల్లించారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, డాక్టర్ సుధాకర్, కుంచాల సంపత్‌రాజు, కేసోజు వెంకట్రాజం, దుర్గాప్రసాద్, కిట్టు, బాసెట్టి జయప్రకాష్, రత్నాకర్‌రెడ్డి, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

నిరుపయోగంగా ఎక్స్‌రే మిషన్



పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రూ. 10లక్షల విలువైన ఎక్స్‌రే మిషన్, ఇతర పరికరాలు ఎనిమిదేళ్లుగా ఆపరేటర్ లేక నిరుపయోగంగా మారాయి. అవసరార్థులకు ఉపయోగపడే ఎక్స్‌రే మిషన్ ఆపరేటర్ లేక నిరుపయోగంగా ఉండటంతో వారు ప్రైవేట్ ల్యాబ్‌లను ఆశ్రయిస్తున్నారు. ఆపరేటర్‌ను నియమించి ఎక్స్‌రే మిషన్‌ను వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

\- పాలకుర్తి

ప్రశ్నించాల్సిన అధికారి పేరు : రవీందర్, డీఎంహెచ్ఓ
ఫోన్‌నంబర్ : 7416188999

విద్యుత్ స్తంభానికి మంటలు



లింగాలఘణపురం: మండల కేంద్రంలోని ఓవర్ హెడ్ ట్యాంక్ సమీపంలో సోమవారం రాత్రి కురిసిన వర్షానికి గుండాల రామక్క స్తంభానికి ఏర్పాటు చేసిన వీధిలైట్ల ఆన్‌ఆఫ్ స్విచ్‌లో మంటలు చెలరేగాయి. వర్షానికి తడి కావడంతో స్విచ్ బోర్డులో ఫేస్ టు ఫేస్ జరిగి ఒక్కసారిగా మంటలు రావడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. కొద్దిసేపు మంటలు మండి ఆరిపోయాయి. అనంతరం ఆ ప్రాంతంలో వీధిలైట్లు ఆఫ్ అయ్యాయి.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



సత్యనారాయణ స్వామి వ్రతం చేస్తున్న భక్తులు



శివలింగానికి పూజ చేస్తున్న భక్తులు

చిల్పూరు: మండలంలోని మల్కాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మార్కండేయ ఆలయంలోని శివలింగానికి శ్రవణ మాస మూడో సోమవారం పురస్కరించుకొని అర్చకుడు చొల్లేటి రాజేశ్వరశర్మ వేద మంత్రాల నడుమ శివలింగానికి పూలు, పాలు, పెరుగు, నెయ్యితో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకుడు రాజేశ్వరశర్మ మాట్లాడుతూ మల్కాపూర్ గ్రామ ప్రజలు ఈనెల 30వ తేదీన వన భోజనాలకు వెళ్లాని, 31న వేంకటేశ్వరస్వామికి బండ్లు తిప్పాలని, సెప్టెంబర్ 1వ తేదీన గ్రామంలో పోచమ్మ బోనాలు నిర్వహించుకోవాలని తెలిపారు.

సిద్దేశ్వరాలయంలో..

బచ్చన్నపేట: శ్రావణ మాస రెండో సోమవారం పురస్కరించుకొని మండలంలోని కొడవటూర్‌లోని సిద్దేశ్వరాలయంలో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజలు చేశారు. అలాగే సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ చిందం వంశీ, ప్రధాన పూజారి ఓం నమశివాయ, సీనియర్ అసిస్టెంట్లు బండారి శ్రీనివాస్, మధు, లక్ష్మికాంత్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేలకూలిన ట్రాన్స్‌ఫార్మర్



స్తంభంతో సహా విరిగి నేలకూలిన ట్రాన్స్‌ఫార్మర్

లింగాలఘణపురం: మండల కేంద్రంలో సోమవారం రాత్రి గాలిదుమారంతో కురిసిన వర్షంతో చెట్టు కొమ్మ విరిగి విద్యుత్ వైర్లపై పడడంతో ఎస్ఎస్–82 నంబర్ ట్రాన్స్‌ఫార్మర్ స్తంభంతో సహా నేల కూలింది. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగడంతో స్పందించిన ట్రాన్స్‌కో అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌కు వెళ్లే సరఫరాను నిలిపి వేసి విద్యుత్‌ను పునరుద్ధరించారు.